01ATP05F_01ATP05F.qxd 05-01-2025 PM 11:28 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 06 జనవరి 2025 పేజీలు : 04

రైల్వే అభివృద్ధికి శక్తి వంచన లేకుండా సహకరిస్తా

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కేంద్రమంత్రి సోమన్న రాష్ట్ర మంత్రి సవిత హిందూపురం ఎంపీ పార్థసారథిలు

సభలో ప్రసంగిస్తున్న కేంద్ర రైల్వే,జలశక్తి మంత్రి వి.సోమన్న, హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి

- అభివృద్ధికి మారుపేరు మోదీ బాబు లు కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి వి. సోమన్న
- విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ఎంపీ పార్థసారథి
- కూటమి ప్రభుత్వం లోనే అభివృద్ధి - మంత్రి సవిత

పెనుకొండ జనవరి 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కేంద్ర రైల్వే మరియు జలశక్తి సహాయమంత్రి వి. సోమన్న అన్నారు. ఆదివారం నాడు పట్టణ సమీపంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ సభలో పాల్గొని ప్రసంగించారు.ఆంధ్రప్రదేశ్ అంటే అభివృద్ధికి నిర్వచనం అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కోసం పాటుపడే సు పరిపాలన దక్షత కలిగిన నాయకుడని , చంద్రబాబు అంటే తనకు ఎంతో ఇష్టమని ఆయన అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలుగు రాష్ట్రాల్లో రైల్వే అభివృద్ధికి తన వంతు సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన శ్రీ సత్య సాయి జిల్లాలో శ్రీకృష్ణదేవరాయ ల రెండవ రాజధానిగా ఉన్న పెనుగొండలో శుభ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, భారతదేశాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్ఓబి పెనుగొండ పట్టణం అనంతపురం ధర్మవరం మరియు పుట్టపర్తి మధ్య రైల్వే ట్రాక్ ల మీదుగా రోడ్డు రాకపోకలకు అడ్డంకులు లేకుండా సులభతరం చేస్తున్నదన్నారు. నేటితో పెనుగొండ వాసుల చిరకాల కోరిక నెరవేరిందన్నారు. 2021 మార్చి 15 న నిర్మాణం సుమారు రూ.33.50 కోట్లతో 63.4 మీటర్లు అనంతపురం వైపు 443 మీటర్లు పెనుగొ ండ వైపు 130 మీటర్ల అప్రోచ్ పొడువుగా వంతెన నిర్మాణం జరిగి నేడు ప్రజలకు ఉపయోగంగా ఉన్నట్లు ఆయన తెలిపారు.రైల్వే శాఖకు సంబంధించి కేంద్ర బడ్జెట్ 2009 నుండి 2004 వరకు ఆంధ్రప్రదేశ్ సగటు వార్షిక రైల్వే బడ్జెట్ .రూ .886 కోట్లు కాగా ప్రస్తుతం 2024 2025 సంవత్సరానికి ఆంధ్ర ప్రదేశ్ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ. 9151 కోట్లు కేటాయించినట్లుతెలిపారు. అలాగే 2009 నుండి 2014 వరకు 1168 కిలోమీటర్ల ట్రాక్ డబ్బింగ్ పనులు ఆంధ్రప్రదేశ్ లో జరిగినట్లు తెలిపారు. గతం పది సంవత్సరాల నుండి ఆంధ్రప్రదేశ్ లో సుమారు 36 84 కిలోమీటర్ల డబ్బింగ్ పనులు జరిగాయని, అలాగే ట్రాక్ల విద్యుదీకరణ పై కూడా ప్రభుత్వం దృష్టిని కేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. 2014 నుండి ఇప్పటివరకు రైల్వే అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.33428 కోట్లు కేటాయించడం జరిగిందని, అమృత్ భారత్‌కు సంబంధించి రూ. 33 50 కోట్ల వ్యయంతో రైల్వే స్టేషన్ డెవలప్మెంట్ పథకం కింద మొత్తం 73 స్టేషన్లలోఅభివృద్ధి పనులకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రాయలసీమ ప్రాంతంలోని తిరుపతి స్టేషన్ అభివృద్ధి కి రూ. 300 కోట్లతో పనులు జరుగుతున్నాయని, విశాఖపట్నం స్టేషన్ కు రూ.456 కోట్లతో, నెల్లూరు రూ. 103 కోట్లతో, హిందూపురంకు ఏ బి ఎస్ ఎస్ కింద సుమారు రూ.20 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. పుట్టపర్తి రైల్వేస్టేషన్లో 18 కోట్ల రూపాయలతో, పెనుగొండలో కూడా రూ.20 కోట్ల రూపాయలతో గూడ్స్ షెడ్ నిర్మాణానికి పరిపాలన అనుమతి చర్యలు , రూ.3 00 కోట్లతో పెనుగొండ నుండి మాకాజి పల్లి డబ్బింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని చా కర్లపల్లి స్టేషన్‌ను నెల రోజుల్లో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. అలాగే పెనుగొండ , పుట్టపర్తి ప్రాంతంలో రైల్వే పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు.. చాకర్లపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న పనులు నెల రోజుల్లో పూర్తి చేసి ప్రారంభిస్తామన్నారు. పెద్ద చెరువు కట్ట ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఆర్వో ఆర్ కోసంఅవసరమైన పనులు అన్నింటిని 30 రోజుల్లో నిర్మాణాల పనులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రైల్వే శాఖ అధికారులను సభ వేదిక నుంచే ఆయన ఆదేశించారు. హిందూపురం ఎంపీ పార్థసారథి,మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యేపల్లెసింధూర రెడ్డి ల అభ్యర్థనల కు మంత్రి స్పందించి ఆయా ప్రాంతాలలో కూడా సత్వరమే రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.అంతకుముందు హిందూపురంఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న ముఖ్యమంత్రి అని అన్నారు. ప్రధానమంత్రి మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లా నేతృత్వంలో స్వర్ణాంధ్రప్రదేశ్ నెలకొంటుందన్నారు. దాదాపు 40 సంవత్సరాల తర్వాత

మిగతా 3లో...

రుద్రంపేట సర్పంచు చెక్‌పవర్ రద్దు

- అవినీతి, అక్రమాలపై అధికారుల ఉత్తర్వులు - అప్పటి కార్యదర్శి డొక్కా కృష్ణ సస్పెండ్
- కార్యదర్శులు ముత్యాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్పెషలాఫీసర్ అలివేలమ్మలకు నోటీసులు
- వారిపై తదుపరి చర్యలకు కమిషనర్‌కు నివేదిక - జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు

డిపివో నాగరాజునాయుడు

రుద్రంపేట సర్పంచు పద్మావతి

స్పెషలాఫీర్, ఎంపిడివో అలివేలమ్మ

కార్యదర్శి ముత్యాలరెడ్డి

కార్యదర్శి డొక్కా కృష్ణ

అనంతపురం కలెక్టరేట్, జనవరి 5, ప్రభాతవార్త

పంచాయతీ నిధుల అవినీతి, అక్రమాలపై అనంతపురం మండలంలోని రుద్రంపేట పంచాయతీ సర్పంచు పద్మావతి చెక్‌పవర్‌ను కలెక్టరు ఉత్తర్వుల మేరకు రద్దు చేసినట్టు జిల్లా పంచాయతీ అధికారి నాగరాజునాయుడు తెలిపారు. ఈ నెల 2వ తేదీన ఈ మేరకు కలెక్టరు నుంచి ఉత్తర్వులు వెలువడినట్టు తెలిపారు. ఆదివారం ప్రభాతవార్తతో డిపివో నాగరాజు మాట్లాడుతూ రుద్రంపేట పంచాయతీలో సుమారు రూ.36లక్షలపైన అవినీతి జరిగినట్టు స్థానికులు 2022 సంవత్సరంలో లోకాయుక్తలో ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి నుంచి ఉన్నతాధికారులు రుద్రంపేట పంచాయతీలో జరిగిన పనులపైన, అవినీతి, అక్రమాలపైన విచారణ కొనసాగిందన్నారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్టు తేటతెల్లమైందని చెప్పారు. సమగ్ర విచారణ నివేదికను కలెక్టరుకు సమర్పించామని తెలిపారు. సర్పంచు పద్మావతి చెక్‌పవర్‌ను రద్దు చేసి వెంటనే ఎంపిడివో దివాకర్‌ను ఆ పంచాయతీ స్పెషలాసీర్‌గా నియమించి చెక్‌పవర్‌ను ఇవ్వాలని కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఈ మేరకు ఈ విషయాన్ని సర్పంచు పద్మావతికి తెలియజేశామని తెలిపారు. 2022 సంవత్సరం నుంచి పని చేసి అవినీతి ఆరోపణలు ఉన్న అప్పటి కార్యదర్శి డొక్కా కృష్ణను సస్పెండ్ చేశామని తెలిపారు. గతంలో రుద్రంపేటలో పని చేసిన మిగతా కార్యదర్శులు ముత్యాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి, స్పెషలాఫీసర్ అలివేలమ్మలు కూడా అవినీతిలో ప్రమేయం ఉందని, వారికి నోటీసులు జారీ చేశామని అన్నారు. ప్రస్తుతం బత్తలపల్లిలో ముత్యాలరెడ్డి, శ్రీనివాసరెడ్డి సోమందేపల్లిలో పని చేస్తున్నారని, అప్పటి స్పెషలాఫీసర్ అలివేలమ్మ పుట్లూరులో ఎంపిడివోగా పని చేస్తోందని తెలిపారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనరుకు, లోకాయుక్త కోర్టుకు నివేదిక పంపించామని చెప్పారు. అప్పటి కార్యదర్శి రామకృష్ణపైన కూడా అవినీతి ఆరోపణలు ఉన్నాయని, వీటిపై కూడా విచారణ చేపడుతున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు తదుపరి చర్యలు ఉంటాయని అన్నారు. జిల్లాలోని ఏ పంచాయతీలో అయినా అవినీతి జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల అభివృద్ధికి వచ్చిన నిధులు వాటికే ఖర్చు చేయాలన్నారు. అక్రమాలపై పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పంచాయతీలలో తాగునీరు, రోడ్లు, వీధిలైట్లు, డ్రెయినేజీ ఏర్పాటు, పారిశుధ్య పనులను మెరుగు చేసి అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. ఎక్కడైన ఏవైన సమస్యలు ఉన్నా, అవినీతి, అక్రమాలు చోటుచేసుకున్నా తమకు తెలుపాలని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఉరవకొండలో రెచ్చిపోతున్న మట్టి దొంగలు..!

-విచ్చలవిడిగా హంద్రీనీవా ప్రధాన కాలువ మట్టి అక్రమ రవాణా వ్యాపారం
-జేసీబీలు పెట్టి కాలువ గట్ల మట్టిని తవ్వి వెంచర్లకు తరలిస్తున్న వైనం
-అన్నీ తెలిసినా ఇదేమని ప్రశ్నించని నీటిపారుదల, రెవెన్యూ అధికారులు
-హంద్రనీవా కాలువ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నా స్పందించని దైన్యం
-కాలువ మట్టి అక్రమ రవాణాతో లక్షలాది రూపాయలు గడిస్తున్న వ్యాపారులు

ఇంద్రావతి గ్రామంవద్ద హంద్రీనీవా కాలువ మట్టి తవ్వకాలు జరిపిన దృశ్యం

జేసీబీలతో మట్టిని తవ్వుతున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 5 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రాంతంలో మట్టి దొంగలు రెచ్చిపోతున్నారు. పట్టణానికి సమీపంలోని చిన్నముష్టూరు. ఇంద్రావతి, మోపిడి గ్రామాల వద్ద నుండి హంద్రీనీవా ప్రధాన కాలువ గట్ల మట్టి తవ్వి ఉరవకొండ చుట్టూ అడ్డూ అదుపు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న రియల్ వెంచర్లకు తరలించి లక్షలాది రూపాయలు గడిస్తున్నారు. ప్రతినిత్యం ట్రక్కులు, ట్రాక్టర్లతో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారి గుండా వందలాది ట్రిప్పుల హంద్రీనీవా మట్టిని అక్రమంగా రవాణా చేస్తుండటంతో కాలువ గట్లు బలహీనపడి ఇప్పటికే కోతలకు గురవుతుండగా కాలువ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇదంతా నీటి పారుదల, రెవెన్యూ శాఖల అధికారుల కళ్లముందరే జరుగుతున్నా చర్యలు తీసుకోకపోగా కనీసం ఇదేమని ప్రశ్నించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సర్దుకుపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే...

ఉరవకొండ పట్టణ శివార్లలో ఇదివరకు పంటలతో కళకళలాడుతూ కనిపించే వ్యవసాయ భూముల్లో ఇప్పుడు రియల్ వెంచర్లు వెలుస్తున్నాయి. అయితే ఆ భూములన్నీ నల్లరేగడివి కావడంతో వెంచర్లలో వేసిన ప్లాట్లను అమ్ముకోవడానికి రియల్ వ్యాపారులు అందులో అడుగు, రెండడుగల మేర గరుసు మట్టిని వేయించి చదును చేయిస్తున్నారు. దీంతో కొందరు రాజకీయ పలుకుబడి కల్గిన వ్యక్తులు పట్టణానికి దాదాపు 4 కిలోమీటర్ల దూరంలో చిన్నముష్టూరు గ్రామ సమీపంలోని హం ద్రీనీవా హంద్రీనీవా కాలువ గట్లతోపాటు ఇంద్రావతి, మోపిడి ప్రాంతాల్లో కాలువ గట్లను జేసీబీలు పెట్టి తవ్వించి పదుల సంఖ్యలో ట్రక్కులు, ట్రాక్టర్లతో

మిగతా 3లో...

జిల్లా అభివృద్ధిపై అనంత వెంకటరెడ్డి ముద్ర ప్రత్యేకమైనది

-సాగునీటి సాధనకు చేసిన కృషి మరువలేనిది - ఘనంగా అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతి వేడుకలు

అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న తనయుడు అనంత వెంకటరామిరెడ్డి

అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పిస్తున్న కుటుంబీకులు, మహిళా నేతలు

అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త

జిల్లా అభివృద్ధిపై దివంగత నేత అనంత వెంకటరెడ్డి ముద్ర ప్రత్యేకమైనదని పలువురు వక్తలు కొనియాడారు. దివంగత నాయకుడు అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి, రోటరీ పురం వద్ద ఉన్న అనంత వెంకటరెడ్డి ఘాట్ వద్ద పలువురు నేతలు, అనంత అభిమానులు ఘన నివాళులు అర్పించారు. నగరంలోని అనంత వెంకటరెడ్డి విగ్రహం వద్ద, రోటరి పురం వద్ద ఉన్న ఘాట్ వద్ద మాజీ పార్లమెంట్ సభ్యులు తలారిరంగయ్య, గోరంట్ల మాధవ్, అనంత వెంకటరెడ్డి తనయుడు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డితోపాటు అనంత వెంకటరెడ్డి కుటుంబీకులతోపాటు అనంతపురం నగరంతోపాటు పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన అనంత వెంకటరెడ్డి శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు తరలివచ్చి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. దివంగత నేత అనంత వెంకటరెడ్డి తనయుడు కావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్తానని పేర్కొన్నారు. జిల్లాలో సాగునీటి రంగ అభివృద్ధికి తన తండ్రి చేసిన సేవలను గుర్తించి దివంగత నేత వైఎస్ఆర్ హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకంగా నామకరణం చేశారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితానికి మార్గ దర్శకులు తన తండ్రి అనంత వెంకటరెడ్డి చూపిన మార్గమే కారణమని పేర్కొన్నారు. అదే విధంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎంపిలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, బిసి సెల్ రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్, మాజీ రజకాభివృద్ధి సంస్థ మీసాల రంగన్నలు మాట్లాడుతూ.. రాయలసీమలో ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీగా మూడు పదవులు నిర్వహించిన ఏకైక నాయకుడు దివంగత నేత అనంత వెంకరెడ్డి మాత్రమే అన్నారు. ముఖ్యంగా జిల్లాలోకరువు నివారణ కోసం డిపిఎపి, డిడిపి పథకాలను తీసుకొచ్చిన ఘనత దివంగత నేత వెంకటరెడ్డి కృషి ఫలితమేనని పేర్కొన్నారు. దివంగత నేత అనంత వెంకటరెడ్డి రాజకీయ జీవితంలో కొనసాగుతున్న సమయంలో జిల్లాలో ఫ్యాక్షన్ తీవ్రత అధికంగా ఉండేదన్నారు. అయినప్పటికీ ఫ్యాక్షన్ రాజకీయాలు చేయకుండా నేరచరిత్రను ప్రోత్సహించకుండా శాంతి స్థాపన దిశగా రాజకీయాలు చేశారన్నారు. మహనీయుని స్ఫూర్తితో నేటి రాజకీయ నేతలు పనిచేయాలని సూచించారు. నూతన రాజకీయ నేతలకు అనంత వెంకటరెడ్డి మార్గదర్శకులన్నారు. హంద్రీ నీవా సాధనలో ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ రాజకీయాలు చేశారని, జిల్లాకు పెద్ద మనిషిగా అనంత వెంకటరెడ్డికొనసాగారని కొనియాడారు. అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్‌నేతలు, కార్పోరేటర్లు పాల్గొని అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దివంగతనేత అనంత వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, అనంత సుబ్బారెడ్డి, అనంత చంద్రారెడ్డి, అనంత మీన, ప్రొఫెసర్ విద్యా సాగర్‌రెడ్డి, మాలతి, సువర్ణ అనంత లిఖితలతోపాటు పలువురునాయకులు పాల్గొన్నారు.

రక్తం ఎరుపు ఉన్నంతకాలం ఎర్రజెండా రెపరెపలు

రైతుల సమస్యలను పట్టించుకోని చంద్రబాబు పవన్ కళ్యాణ్ : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఐ నేతలు

అనంతపురం, జనవరి 05 (ప్రభాత వార్త బ్యూరో)

స్వాతంత్రోద్యమానికి పూర్వం భూ పోరాటాలు, పెత్తందారులు, రజాకార్లకు వ్యతిరేకంగా బ్రిటిష్ పాలనకు ఎదురెడ్డి నిలిచిన భారత కమ్యూనిస్టు పార్టీకి వందేళ్లు పూర్తి అయ్యాయని, మరో వందేళ్లయిన చరిష్మా తగ్గకుండా ఉద్యమాలు చేస్తూనే ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ అన్నారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం బెస్తరపల్లి లో అమరవీరుల స్తూప ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన ఆయన బహిరంగ సభ ఉద్దేశించి మాట్లాడారు. అంతకుముందు కళ్యాణదుర్గం, తూముకుంట, బెస్తరపల్లిలో ఏఐఎస్ఎఫ్, ప్రజా సంఘాల నాయకులు బైక్ ర్యాలీలతో ఎర్ర జెండా పట్టుకుని ఊరేగింపుగా రాష్ట్ర, జిల్లా నాయకత్వాన్ని స్వాగతం పలికారు. బెస్తరపల్లిలో అమరవీరుల స్థూపావిష్కరణ చేసిన అనంతరం నూతనంగా నిర్మించిన సిపిఐ కార్యాలయం, గ్రంధాలయం ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో స్థానిక సీనియర్ నాయకులు ఓబులపతి బీకే గోపాల్ అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, రాజారెడ్డి, కేశవరెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు టి. నారాయణస్వామి, పి. రామకృష్ణ, బి. రమణయ్య, ఎన్. శ్రీరాములు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడు, నాయకులు వి.కె.కృష్ణుడు, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు, కార్యదర్శి హనుమంతు రాయుడు, కుళ్లాయిస్వామి, పద్మావతి, మాజీ ఎంపీపీ గిరిజమ్మ,నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అమరవీరుల పేరు మీద బెస్తరపల్లిలో జరుగుతున్న కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వందేళ్లుగా జరుగుతున్న భూ పోరాటాల్లో ప్రాధాన్యత సంతరించుకున్న బెస్తరపల్లి భూ పోరాటంలో పేదలకు 45 వేల ఎకరాల భూమి పంచిన ఘనత ఇక్కడ నాయకత్వానికి దక్కుతుందని భంగి రామప్ప, బంగి ఎర్రిస్వామి, బిటి రామన్న, గోవిందప్ప, లింగన్న, నాగిరెడ్డి ,పి ఎస్ శర్మ తదితరులకు దక్కుతుందన్నారు. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెస్ పార్టీలు మాత్రమే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాయని ఆయన గుర్తు చేశారు. రాయల్ నేవీ తిరుగుబాటు ఉద్యమంలో ఓడలపై ఎర్రజెండా ఎగురవేసి నిరసన తెలిపిన ఘనత కమ్యూనిస్టు పార్టీకి దక్కు. భూమి కోసం, భుక్తి కోసం, దీన్నే వారికే భూమి అనే నినాదంతో రక్త తర్పణం చేసిన ఘనత కమ్యూనిస్టుపార్టీకే దక్కుతుందని గుర్తు చేశారు. అధికారంలో ఉన్నా, లేకున్నా కష్టజీవుల కోసం నిలబడే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. చరిత్ర లేని బిజెపికి దేశాన్ని పాలించే అర్హత లేదని అన్నారు. ప్రజల మధ్య చీలిక తెచ్చి కుల మతాలను రాజేసి, ఓట్లు రాబట్టుకొని అధికారంలోకి వస్తున్న మోడీ హిందువులకు చేసింది ఏమీ లేదన్నారు. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లో రైతులు మద్దతు ధర కోసం ధర్నా చేస్తా ఉంటే పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ధరల పెరుగుదల, పేదరికం, నిరుద్యోగం పై ఏనాడూ మాట్లాడరన్నారు.ముస్లిం, మైనార్టీలు, క్రైస్తవులు, సిక్కులు ఇలా వేర్వేరుగా రాజకీయం చేసి అధికారంలోకి వస్తున్నా రని అన్నారు. 143 కోట్ల జనాభా కలిగిన భారత దేశంలో మెజార్టీ గా ఉన్న హిందువులకు బిజెపి ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమల్లో ఉంది కనుక దేశంలో అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్, నెహ్రూ, గాంధీ లాంటి వారిని కించపరుస్తూ నీచ రాజకీయాలకు ఒడిగడుతున్నారని దుయ్యబట్టారు. స్వాతంత్రోద్యమంలో పోరాటాలు త్యాగాలకు వెళ్లి, జైళ్లకు వెళ్లి వచ్చిన వారిని కించపరుస్తూ పబ్బం గడుపుతున్న బిజెపి ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు . ఎన్నికల హామీలను కాలయాపన చేస్తున్న చంద్రబాబు రాష్ట్రంలో గత ఏడాది అధి కారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గజిని కంటే ఎక్కువ మతిమరుపు ఉన్న వ్యక్తి అని

మిగతా 3లో...

రెవెన్యూశాఖలో సంచలనం

- పరీక్ష లేకుండా విఆర్ఏ ఉద్యోగం !
- 12 సంవత్సరాల తరువాత వెలుగులోకి
- పరీక్షలు లేకుండా ఉద్యోగం, పదోన్నతి కల్పన
- పదోన్నతి కల్పించడంతో బయటపడ్డ వ్యవహారం
- విచారణ వేగవంతం చేయాలని డిమాండ్

లోకేష్‌ను ఉద్యోగం నుండి తొలగించాలని తహశీల్దార్‌కు అర్జీ ఇస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (ఫైల్‌ఫోటో)

విడపనకల్లు, జనవరి 5 ప్రభాతవార్త

మండలంలో తాజాగా వెలుగులోకి వచ్చిన ఓ అవకతవక వ్యవహారం స్థానికంగా సంచలనంగా మారింది. తహశీల్దార్ కార్యాలయంలో 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు జీతం తీసుకుంటున్న లోకేష్ అనే వ్యక్తి ఎటువంటి పరీక్షలు రాయకుండానే గ్రామ రెవెన్యూ సహాయకుని ఉద్యోగం పొందిన సంఘటన స్థానికంగా సంచలనంగా మారింది. ఆయన గత ఏడాది ఈ పదవి నుండి పదోన్నతి కూడా పొందడం విశేషం. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాల్సి వుంటుంది. అయితే లోకేష్ ఎలాంటి పరీక్షలు రాయకుండానే ఉద్యోగం సొంతం చేసుకున్నాడన్నది పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఆయన గత 12 సంవత్సరాలుగా విడపనకల్లు మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్నట్లు జీతం తీసుకున్నా ఈ విషయం తోటి ఉద్యోగులకు తెలియకపోవడం గమనార్హం. అయితే ప్రస్తుతం ఈ ఘటన స్థానిక ఉద్యోగుల్లో ఆగ్రహం రేపుతోంది.

అవకతవకల బండారం బట్టబయలైంది ఇలా :

విడపనకల్లు మండల తహశీల్దార్ కార్యాలయంలో గత 12 ఏళ్లుగా ఒక రహస్య ఉద్యోగి విధులు నిర్వహిస్తున్న సంచలన విషయం బయటపడింది. గ్రామ రెవెన్యూ సహాయకునిగా పనిచేస్తున్న లోకేష్ అనే వ్యక్తికి ఇటీవల పదోన్నతి లభించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆశ్చర్యకరంగా లోకేష్ ఎవరు అతని నియామకం ఎప్పుడు జరిగిందనే విషయం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులకు తెలియదు. పదోన్నతి జాబితాలో లోకేష్ పేరు కనిపించడంతో సహోద్యోగులు అతని గురించి ఆరా తీశారు. అయితే గత 12 ఏళ్లుగా జీతం తీసుకుంటున్నప్పటికీ అతన్ని కార్యాలయంలో ఎవరూ చూడలేదని వారు వెల్లడించారు. అయితే ఈ లోకేష్ ఎవరన్నదీ కాదు అతని నియామకం ఎప్పుడు జరిగిందో కూడా తోటి ఉద్యోగులకు తెలియకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. పదోన్నతి సమయంలో ఈ వ్యవహారం వెలుగులోకి రావడం ఉద్యోగుల్లో ఆగ్రహాన్ని రేకెత్తించింది.

ఆవిరైన నియామక నియమాలు :

రెవెన్యూ శాఖలో నియామకాలకు ఎల్లప్పుడూ పోటీ పరీక్షలు తప్పనిసరి. సాధారణంగా రెవెన్యూ శాఖలో నియామక

02ATP05_02ATP05.qxd 05-01-2025 PM 11:24 Page 1

శంఖారావంలో నాయకుల జోరు

సభలో జిఎం శేఖర్, వేణుగోపాలరావు

హిందూపురం జనవరి 5 ప్రభాతవార్త

విశ్వ హిందు పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో ఆదివారం జరిగిన హైందవ శంఖారావం భారీ బహిరంగ సభలో హిందూపురం పరిసర ప్రాంతాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జనసేన జిల్లా అధికార ప్రతినిధి

హాజరైన రాము తదితరులు

నిమ్మకాయల రాము, బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, పరిగి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు. హిందూపురం, పెనుకొండ నియోజకవర్గాల నుంచి వేలాదిమంది హిందువులు ఐక్యంగా సభకు హాజరై జై శ్రీరామ్.. భారత్ మాతాకు జై అన్న నినాదాలతో హోరెత్తించారు.

వైభవంగా శ్రీ సుబ్రహ్మణ్యస్వామి రథోత్సవం

ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్య స్వామి ← రథోత్సవం దృశ్యం →

హిందూపురం టౌన్ జనవరి 5 ప్రభాతవార్త

స్కంద షష్ఠి సందర్భంగా ఆదివారం శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయాలు, నాగుల పుట్టల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి మూలవిరాట్ కు విశేషాలంకరణ చేశారు. మధ్యాహ్నం కన్నుల పండుగగా రథోత్సవం నిర్వహించారు. శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ కుమారస్వామి రథంపై విహరించారు. అదేవిధంగా పరిగి మండలం పైదేటి తదితర ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో కూడా విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు జరిగాయి.

భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

హిందూపురం టౌన్ జనవరి 05 ప్రభాతవార్త

సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి సందర్భంగా ఆదివారం హిందూపురం పట్టణంలోని శ్రీనివాస నగర్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో హిందూపురం పంచాయతీ కార్యదర్శి కేంచరాయప్ప దంపతులు భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజలు వారు పాల్గొని పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కేంచరాయప్ప మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది సుబ్రహ్మణ్యస్వామి సృష్టి సందర్భంగా స్వామివారి సేవలో మా కుటుంబం పాల్గొంటుందని తెలిపారు.

అన్నప్రసాదం పంపిణీ చేస్తున్న కేంచరాయప్ప దంపతులు

చేనేపల్లిలో వైభవంగా షష్టి వేడుకలు

- పోటెత్తిన భక్తులు - భారీ ఎత్తున అన్నదానం

శ్రీసుబ్రమణ్యస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

చిలమత్తూరు, జనవరి 5 ప్రభాతవార్త

మండలంలోని చేనేపల్లి గ్రామంలో వెలసిన శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో షష్టి వేడుకలను ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు ఉదయం సుప్రభాతసేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. షష్టి సందర్భంగా శ్రీసుబ్రమణ్యస్వామి వివిధ రకాల పుష్పాలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పుట్టలోకి పాలుపోసి తమ మొక్కులు తీర్చుకుని అనంతరం స్వామివారి పూజల్లో పాల్గొని దర్శించుకున్నారు. దాదాపు 5 వేల మంది భక్తులు హాజరుకావడంతో చేనేపల్లి భక్తజనసందోహం మధ్య సండి వాతావరణం నెలకొంది. హాజరైన భక్తులకు ఆలయ కమిటీ వారు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లె గ్రామం కావడంతో అన్నదాన కార్యక్రమం ఊరి బయట నిర్వహించడంతో చూడడానికి వనభోజనాలను తలపించింది. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్వామివారిని ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావుతో పాటు మండల నాయకులు దర్శించుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మృతి చెందిన ఆదిలక్ష్మి

పెనుకొండ జనవరి 5 ప్రభాతవార్త

పట్టణ సమీపంలో జర్నలిస్టు కాలనీ వద్ద మడకశిర రోడ్డులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన ఆదిలక్ష్మి (50) మృతి చెందింది. పట్టణంలోని బోయగిరికి చెందిన బోయ రామాంజనేయులు బోయ ఆదిలక్ష్మి దంపతులు కర్ణాటక లోని నాగలమడక గ్రామంలోని సుబ్రహ్మణ్య స్వామి దేవాలయానికి ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి పట్టణానికి వస్తు పట్టణ సమీపంలో ప్రమాదానికి గురయ్యారు. ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆకస్మికంగా వాహనానికి ఆవు రావడంతో ఢీకొని సమాధానం జరిగింది ప్రమాదంలో భార్యా ఆదిలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందింది. భర్త రామాంజనేయులు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు వీరికి ఇద్దరు కుమారులు ఉండగా వారు అయ్యప్ప మాల ధరించి శబిరమలకు వెళ్లారు. సంఘటన విషయం తెలుసుకొని తిరిగి వస్తున్నారు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయండి

న- వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్

అమరాపురం జనవరి 5 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు తో పాటు కొత్తగా పింఛన్లు మంజూరు చేసి ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు సేవలు అందించాలని ఆయన కోరారు. విద్యార్థులకు తల్లికి వందనం అమలుతో పాటు రైతులకు రైతుబంధు సేవలను అందించి ఆదుకోవాలని కోరారు. మండలంలో వక్క మార్కెట్ ఏర్పాటుకు జిల్లా స్థాయి అధికారులు ప్రజా ప్రతినిధులు స్థలపరిశీలన చేశారేగాని అనంతరం పనులు జరగడంలో జాప్యం జరుగుతున్నదని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు.

రైల్వే బ్రిడ్జికు అటల్ జీ పేరును పెట్టండి

-కేంద్ర రైల్వేశాఖ మంత్రిని కోరిన గోరంట్ల బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మినారాయణ

కేంద్ర మంత్రికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గోరంట్ల, జనవరి 5 ప్రభాతవార్త

రైల్వే బ్రిడ్జికి మాజీ ప్రధాని అటల్‌బిహారీవాజ్‌పేయి పేరు పెట్టాలని గోరంట్ల మండల భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో కేంద్రమంత్రి సోమ్మన్నకు వినతిపత్రం అందచేశారు. పెనుకొండ నియోజకవర్గం బిజెపి నాయకులు పెనుకొండ పట్టణంలో రైల్వే బ్రిడ్జిని కేంద్ర రైల్వే మరియు జలశక్తి మంత్రి వి.సోమన్న ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి, రాష్ట్ర బిసి సంక్షేమ, జౌళిశాఖామంత్రి సవితమ్మ, పుట్టపర్తి శాసనసభ్యులు, ఎంఎల్సి మంగమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, పెనుకొండ స్థానిక నాయకులు, మండల అధ్యక్షురాలు ఎల్.మమత, గోరంట్ల మండల బిజెపి అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, డాక్టర్ గోపినాథ్, పూలగంగాధర్, రామాంజనేయులు, రవి, ముత్యాలప్ప, సంజీవలక్ష్మి, హరీష్, మారుతి, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర టౌన్ జనవరి 5, ప్రభాతవార్త

పండితులతో ఆశీర్వాదం తీసుకుంటున్న ఎమ్మెల్యే రాజు

పూతలపట్టు నియోజక వర్గం, కాణిపాకంలో కొలువు దీరిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు దివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు స్థానిక పూతల పట్టు శాసనసభ్యులు కె.మురళీ మోహన్ స్వాగతం పలికి ఆలయంలోకి మర్యాదపూర్వకంగా వెంటబెట్టుకుని తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు కు ఆలయ ఈఓ, ప్రధాన అర్చకులు పూర్ణకుంభం, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు కు స్వామి వారి హారతి, తీర్థ ప్రసాదాలను అందించారు. స్వామి వారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు కు ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించగా, ఆలయ ఈఓ స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు. ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు , లతో పాటు స్వామివారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు పి వెంకటప్ప, దరూర్ ఓబుల నాయుడు, నాగరాజు, ఆది నరసింహులు, శ్రీనివాసులు, గణేష్, శివ దర్శించుకున్నారు.

శ్రద్ధ ఇన్సైట్స్ స్కాలర్షిప్ టెస్ట్

స్కాలర్షిప్ టెస్టులో పాల్గొన్న విద్యార్థులు

మడకశిర టౌన్ జనవరి 5 ప్రభాతవార్త

మడకశిర మండల పరిధిలోని ఆర్, అనంతపురం సమీపంలో ఉన్నటువంటి శ్రద్ధ ఇన్సైట్స్ జూనియర్ కాలేజీ స్కాలర్ షిప్ టెస్ట్ కు మూడు వందలయాభై మంది విద్యార్థులు హాజరయ్యారు, ఈ విద్యార్థులు స్కాలార్ షిప్ టెస్ట్ యందు 90 మార్క్స్ తీసుకొన్న విద్యార్థులకు 100 కాలేజీ ఫీస్ స్కాలర్ షిప్ ఇవ్వడం జరుగుతుందని శ్రద్ధ కళాశాల ప్రిన్సిపాల్ తెలియ జేశారు, విద్యార్థులకు వారు తీసుకొన్న మార్కుల ను బట్టి స్కాలర్ షిప్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు,సుమారు 350 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయడం జరిగిందని దీనియొక్క ఫలితాలను త్వరలోనే ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ కాంతారావు తెలిపినారు, ఈ పరీక్షకు విద్యార్థులు నుంచి మంచి స్పందన రావడం సంతోషదాయకం అని వచ్చేనెల ఫిబ్రవరి 2వ తేదీన కూడ జరుపబడుతుందని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు,

వణికే ఓబవ్వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

మాల మహానాడు నాయకుల దృశ్యం

అమరాపురం జనవరి 5 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ మండలం మందలపల్లి గ్రామం నందు ఈనెల 19న మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే వీర వనిత వణికే ఓబవ్వ జయంతి వేడుకలను మాల సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అమరాపురం మండల మాల మహానాడు కన్వీనర్ నరసింహమూర్తి, మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షుడు కాచికుంట వెంకటేష్, తాలూకా ఉపాధ్యక్షుడు జయరామప్ప, తాలూకా జనరల్ సెక్రెటరీ సోమకుమార్, మాల మహానాడు నాయకులు టీచర్ తిప్పేస్వామి,వెలుగు మల్లికార్జున, ఉదుగూరు రాజశేఖర్, గుడిబండ కన్వీనర్ మూర్తి జనరల్ సెక్రెటరీ గోవిందరాజు, గౌరవాధ్యక్షులు లక్ష్మణ్ ,బసవరాజు తదితరులు కోరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం మండలంలోని మాల సోదరుల ప్రతి ఇంటికి వెళ్లి జయంతి వేడుకలకు తరలి రావాలని ఆహ్వాన పత్రికలను అందజేసినట్లు వారు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రామాంజనేయులు ఫైల్ ఫోటో

బత్తలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గతవారం క్రితం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు. బత్తలపల్లి చెందిన వడ్డే రామాంజనేయులు గతవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడగా అనంతపురం బెంగళూరు ఆసుపత్రిలలో చికిత్స పొందాడు. బెంగళూరు నుండి తిరిగి అనంతపురం తీసుకురాగా ఆదివారం అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు కార్పెంటర్గా జీవనం సాగిస్తున్నాడు.మృతునికి భార్యతో పాటు కుమారుడు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పేదల జీవితాల్లో కంటి వెలుగులు నింపిన స్ఫూర్తి ప్రధాతలు

శ్రీమతి యం.రేఖ ఆది శేషారెడ్డి దంపతులు

- దాదాపు 30 లక్షల వ్యయంతో 131 ఉచిత కంటి ఆపరేషన్లు

నేత్రాలయ వైద్య సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం.

కొత్తచెరువు జనవరి 5 ప్రభాతవార్త

ఉచిత కంటి ఆపరేషన్లు చేయించుకున్న వృద్ధులు. దృశ్యం

కేశా పురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు రిటైర్డ్ హిందీ పండిట్ నాగిరెడ్డి కుమారులు, కోడలు రేఖ ఆదిశేషారెడ్డి దంపతులు అంకితభావం కలిగి సేవ గుణంతో గ్రామీణ ప్రాంత నిరుపేదల జీవితాల్లో కంటి వెలుగులు నింపిన స్ఫూర్తి దాతల ని అనంతపురం జిల్లా స్పెషల్ కోర్ట్ జడ్జ్ శివ శంకర్ వారిని కొనియాడారు. ఉచిత కంటి వైద్య శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా స్పెషల్ కోర్టు జడ్జ్ శివ శంకర్, సామాజిక వేత్త తరి మెల ప్రభాకర్ రెడ్డి , వెంకటరెడ్డి కేశా పురం సర్పంచ్ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. .. కొత్తచెరువు మండల పరిధిలోని కేశా పురం గ్రామ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గత డిసెంబర్ నెల 28 నుంచి జనవరి 5 వరకు శంకర నేత్రాలయం వార్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం, లో డాక్టర్స్ అలెక్స్ , రంజిత్ .లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ వాహనంలో ఉచిత కంటి ఆపరేషన్లు ఐదు రోజులు పాటు నిర్వహించారు పది రోజులుపాటు నిర్వహించిన ఈ ఉచిత వైద్య కంటి శిబిరంకు అనూహ్యస్పందన లభించిందని నిర్వాహకులు ఆది శేషారెడ్డి తెలపారు ఈ ఉచిత వైద్య శిబిరానికి మొత్తం 712 మంది కంటికి సంబంధించిన వివిధ సమస్యల పైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది వాటిలో కంటి పొర(కంటి శుక్లాం) ప్రాబ్లం ఉన్న వారికి మాత్రమే గుర్తించి 131 మంది కి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి మందులు కంటి అద్దాలు అంద జేశామన్నారు . జడ్జ్ శివ శంకర్ ప్రభాకర్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వాహకులు ఆదిశేషారెడ్డి పురుషోత్తం రెడ్డి దంపతులను , శంకర నేత్రాలయం వైద్య సిబ్బందిని పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆపరేషన్ చేయించుకున్న దాతలు నేలకోట ముత్యాలమ్మ., శివమ్మ తదితరులు మాట్లాడుతూ మాట్లాడుతూ మాకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేసి మా జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన మా పాలిట ఒక దేవుడు అన్నారు వారి కుటుంబానికి మేము ఎప్పుడూ రుణపడి ఉంటామని ఆ భగవంతుని ఆశీస్సులు ముర్రెడ్డి గారి కుటుంబానికి ఉండాలన్నారు

మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన వై హనుమంతు

షార్ట్ పుట్ లో ద్వితీయ స్థానం సాధించిన వై.హనుమంతు

కొత్తచెరువు జనవరి 5 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ లో వివిధ పోటీల లో బుక్కపట్నం మండలం పాముదుర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్ జి టి ఉపాధ్యాయులు వై హనుమంతు ఎంపికైనట్లు తెలిపారు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లా జేఎన్టీయూ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లా స్థాయిలో నిర్వహించిన మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ (మా) పోటీలు ఉపాధ్యాయులకు నిర్వహించారు ఈ పోటీల్లో శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం బుక్కపట్నం మండలం పాముదుర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఎస్‌జిటీ ఉపాధ్యాయులు వై.హనుమంతు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు 40+ కేజీలు విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం గెలుపొంది బంగారు పతకం సాధించారు అలాగే 800 మీటర్ల విభాగంలో తృతీయ స్థానం సాధించి కాంస్య పథకం పొందారు, షాట్ పుట్ విభాగంలో ద్వితీయ స్థానం తో రజత పథకం సాధించారు జిల్లా స్థాయిలో జరిగిన అథ్లెటిక్ షాట్ పుట్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టీచర్ హనుమంతును అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే సుధాకర్ బాబు ఎస్ టి యు సత్య సాయి జిల్లా శాఖ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హరి ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ మరియు తోటి ఉపాధ్యాయులు పలువురు టీచర్ అనుమంతుని అభినందించారు రాష్ట్ర స్థాయిలో పోటీల్లో కూడా గెలుపొందాలని ఆకాంక్షించారు.

పోస్టాఫీసు పథకాలు సద్వినియోగం చేసుకోండి

కె. గౌరీ శంకర్

కనగానపల్లి జనవరి 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ లో గ్రామీణ ప్రజలకు అన్ని రకాల పథకాలు ఉన్నాయని వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ కే. గౌరీ శంకర్ అన్నారు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీం, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్ సర్టిఫికెట్, కిసాన్ వికాస్ పత్ర, ఐదేళ్ల డిపాజిట్ చేసే పథకం, ఇలాంటి పథకాలు మొత్తం 11 ఉన్నాయని గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పోస్టాపీసు లో పొదుపు చేస్తే వారి జీవితాలకు భద్రత ఉంటుందని సబ్ పోస్ట్ మాస్టర్ కే .గౌరీ శంకర్ తెలిపారు. మరిన్ని వివరాలకు మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించాలని ఆయన కోరారు.

సీఎం, విద్యాశాఖ మంత్రిని దుర్భాషలాడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- టిడిపినేతలు డి.సుధాకర్, లింగ శ్రీధర్‌నాయుడు, ఎ.మారుతిప్రసాద్‌లు స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌కి ఫిర్యాదు

రామగిరి, జనవరి 5 ప్రభాతవార్త

రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను దుర్భాషలాడిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యేప్రకాస్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి అలియాజ్ చందులపై చర్యలు తీసుకోవాలని రామగిరి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కి ఆదివారం టిడిపినేతలు డి.సుధాకర్, లింగ శ్రీధర్‌నాయుడు, ఎ.మారుతిప్రసాద్‌లు స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌కి ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, అన్న తోపుదుర్తిచంద్రశేఖర్‌రెడ్డి అలియాజ్ చందు అనునతడు రాప్తాడు ఎంపిడిఓ ఆఫీస్‌లో కొంత మంది అనుచరులతో కూర్చుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, కుటుంబ సభ్యులను అసభ్య కర రీతిలో బూతులు తిడుతున్న వీడియో సోషల్ మీడియాలో సర్క్యూలేట్ అవుతుందని, ఆ వీడియోను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు పరిశీలించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున అందుకు సంబంధించిన వీడియో పెన్‌డ్రైవన్‌ను ఫిర్యాదుతోపాటు జత చేసి ఇస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నీ ఫ్లై ఓవర్ గా మార్చాలని కేంద్ర సహాయ మంత్రి సోమన్నకి వినతి

పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ఆధునీకరణ కు ప్రత్యేక చర్యలు తీసుకోండి : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కేంద్ర మంత్రి సోమన్నకు వినతి పత్రం సమర్పిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ మంత్రి, తదితరులు

కొత్తచెరువు జనవరి 5 ప్రభాతవార్త

కొత్తచెరువు మండల కేంద్రం పెనుగొండ రహదారిలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి నీ రోడ్డు ఓవర్ బ్రిడ్జిగా మార్చాలని , కొత్తచెరువు రైల్వే స్టేషన్ సమీపంలో రైతులు పొలాలకు వెళ్లేందుకు సౌకర్యంగా అండర్ బ్రిడ్జి నీ నిర్మించాలని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వినతి పత్రం అందజేశారు. పెనుగొండ రోడ్ ఓవర్ వంతెన ప్రారంభోత్సవానికి ఆదివారం విచ్చేసిన సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సోమన్న ను పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మహా సమాధి దర్శనార్థం పుట్టపర్తికి రావాలని ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరిక మేరకు పుట్టపర్తికి విచ్చేసిన కేంద్ర సహాయ మంత్రికి పుట్టపర్తి ప్రశాంతి రైల్వే స్టేషన్లో ఎమ్మెల్యే పల్లి సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుష్ప గుచ్చాం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రిని పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ను ఆధునికరించాలని శ్రీ సత్య సాయి సెంట్రల్ నెంబర్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు కోరారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సోమన్న మాట్లాడుతూ, తప్పకుండా రైల్వే వంతెనలతోపాటు పుట్టపర్తి ప్రశాంతి నిలయం రైల్వే స్టేషన్ ఆధునికరణకు తగిన సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మంత్రి హామీ ఇచ్చారు. సికింద్రాబాద్ కు కేంద్రమంత్రి ప్రత్యేక ట్రైన్లో బయలు దేరి వెళ్ళారు. స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎంపీ పార్థసారథి లు ప్రశాంతి రైల్వే స్టేషన్ లో కేంద్ర సహాయ మంత్రి సోమన్న కు వీడ్కోలు పలికారు.

కందికుంటకు రాష్ట్ర మహిళా సంఘం నేత సన్మానం!

కందికుంటను సన్మానిస్తున్న చేనేత కుల సంఘ నాయకులు

ధర్మవరం రూరల్ జనవరి 5 ప్రభాతవార్త

ధర్మవరం లో జరిగిన కందికుంట వెంకట ప్రసాద్ సత్కార సదస్సు లో రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షురాలు శ్రీ మతి సురువు శ్రీ లత,మధు,దంపతులు పాల్గొని కదిరి ఎమ్మెల్యే కంది కుంట వెంకట ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత ఐక్యత కోసం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ధర్మవరం పట్టణం లో చేనేత కుల సంఘాల నాయకులు పలువురు పాల్గొని సన్మానం చేశారు.అదేవిధంగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను అందరూ ఘనంగా సన్మానం చేయడం పట్ల వారు అందరికీ తమ రాష్ట్ర సంఘం తరుపున కృతజ్ఞతలు తెలియజేసారు.చేనేతల అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమం లో ధర్మవరం చేనేత ఐక్య కులాల వేదిక నేతలు మిగతా కేంద్రాల నుండి పలువురు చేనేత సోదర, సోదరీమణులు, అత్యంత ఉత్సాహంతో పాల్గొని విజయవంతం చేశారు.

పుట్టినరోజు వేడుకలు హాజరైన పరిటాల శ్రీరామ్

పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న శ్రీరామ్

బత్తలపల్లి, జనవరి 5 ప్రభాతవార్త

మండలంలోని ఉప్పర్లపల్లి గ్రామంలో టిడిపి నాయకులు చిదంబర్ రెడ్డి ఇంట్లో జరిగిన పుట్టినరోజు వేడుకలకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ఆదివారం టిడిపి నాయకుడు చిదంబర్ రెడ్డి కుమారుడి మారుతి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్య

03ATP05_03ATP05.qxd 05-01-2025 PM 11:38 Page 1

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు పోటీ పరీక్షలు

- వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు ఎం.రాజశేఖర్‌రెడ్డి

అనంతపురం కల్చరల్, జనవరి 5 ప్రభాతవార్త

జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలోస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు వివిధ పోటీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు ఎం.రాజశేఖర్‌రెడ్డి ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం వివేకానందుని ప్రబోధాత్మక సందేశాలు-జీవిత చరిత్ర అంశంపై స్థానిక శ్రీసరస్వతి విద్యా మందిరంలో పోటీ పరీక్షలు నిర్వహించారు. జనవరి 11వ తేది ఉదయం సరస్వతి విద్యా మందిరంలో భగవద్గీత 12వ అధ్యాయము భక్తి యోగం పఠనం, భావ వివరణపై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించబడు తాయన్నారు. వివేకానంద జయంతి మరుసటి రోజు 12న ఉదయం 8 గంటలకు అశోక్ నగర్‌లోని వివేకానంద పార్కులో విశ్వశాంతికి భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పాత్ర అన్న అంశంపై స్కూల్ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, యోగాసనాల పోటీలు నిర్వహించబడుతాయన్నారు. వివరాలకు 9963028 694, 9959881 882, 93 939 384 47లో సంప్రదించాలన్నారు. అదే రోజు సాయంత్రం విజేతలకు విశిష్ట వ్యక్తుల చేత బహుమతి ప్రధానం చేయబడుతుందన్నారు.

పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

సొసైటీ ఉద్యోగుల సమస్యల పరిష్కరించని యెడల విధులు బహిష్కరిస్తాం

సహకార సంఘాల ఉద్యోగ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 5 ప్రభాతవార్త అనంతపురం ఉమ్మడి జిల్లాలో ఉన్న 108 సొసైటీలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించిన యెడల విధులను బహిష్కరిస్తామని సొసైటీ ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సొసైటీ ఉద్యోగుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు. ఈనెల 7వ తేదీన విధుల నిలుపుదలకు సంబంధించిన వినతిపత్రాన్ని జిల్లా సహకార అధికారులకు బ్యాంకు అధికారులకు అందజేస్తామని 8 తారీఖున నల్ల బ్యాడ్జీలతో జిల్లా కేంద్రంలోని డిసిసిబి బ్యాంకు ప్రధాన కార్యాలయం ముందు హాజరై నిరసన తెలుపు తామని 10 తేదీ నుండి విధులను పూర్తిగా బహిష్కరిస్తామని పేర్కొన్నారు.

పాల్గొన్న సొసైటీ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు

ఈడిగలు రాజకీయ శక్తిగా ఎదగాలి

అనంతపురం కల్చరల్, జనవరి 5 ప్రభాతవార్త

ఈడిగలు రాజకీయ శక్తితో ఎదగాలని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. అదే విధంగా అభివృద్ధికి శక్తివంతంగా నూతన అధ్యక్షులు కృషి చేయాలని సూచించారు. ఆదివారం నగరంలోని రేణుకా యల్లమ్మ దేవాలయం, కళ్యాణ మండపంలో గౌడ/ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా శెట్టిపల్లి సురేంద్రకుమార్‌గౌడ్, రేణుకా యల్లమ్మ ఎడ్యుకేషన్ సొసైటీ నూతన అధ్యక్షులుగా జె.నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ శివసాయిబాబా స్వామిజి, బిసి కుల సంఘాల జేఏసి రాష్ట్రప్రధాన కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్‌లు హాజరయ్యారు. తొలుత రేణుకా యల్లమ్మ సొసైటీ నూతన అధ్యక్షులు జె.నాగేంద్రరావు, 18 మంది సొసైటీ కార్యవర్గ సభ్యులతో ప్రమాణస్వీకారోత్సవం చేయించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా గౌడ, ఈడిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శెట్టిపల్లి సురేంద్ర కుమార్‌గౌడ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు.

నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

మధుసూదన్‌రెడ్డి పదవీ విరమణ సభ

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలో హౌసింగ్ శాఖలో డిఈగా పని చేసే మధుసూధన్‌రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో మధుసూధన్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మధుసూధన్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన పలువురు అధికారులు, అనంతపురం నగరానికిచెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

డీఈ మధుసూధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

నేడు నియోజకవర్గ స్థాయిప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం - తహశీల్దారు బ్రహ్మయ్య

శింగనమల, జనవరి 5 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శింగనమల మండల కేంద్రంలో నేడు(సోమవారం) నియోజకవర్గస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శింగనమల తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ నియోజకవర్గస్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరవుతారని కావున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తహశీల్దారు బ్రహ్మయ్య

ఎస్ఐ విజయ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సుధాకర్

శింగనమల, జనవరి 5 ప్రభాతవార్త

ఇటీవల శింగనమల ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్‌ను చిన్న జలాలపురం టిడిపి నాయకుడు సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట టిడిపి నాయకులు గోపాల్ తదితరులు ఉన్నారు.

ఎస్ఐ విజయ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

ఆథెట్లిక్ పోటీలో మూడు పథకాలు సాధించిన సుంకర రమేష్

అనంతపురం ఓల్డ్ టౌన్ జనవరి 5 ప్రభాతవార్తమాస్టర్స్ అథెట్లిక్ సంస్థ నిర్వహించిన అథెట్లిక్ పోటీలలో అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్ మూడు భాగాలు మూడు పథకాలను సాధించారు. ఆదివారం జెఎనియు గ్రౌండ్లో 30 నుండి 100 సంవత్సరాల వయస్సు కలిగిన వ్యకులకు నిర్వహించిన పోటీలలో జావలిన్ త్రో షార్ట్ పుట్ ఐదు కిలోమీటర్ల నడక విభాగాలలో ఈ పథకాలను ఆయన సాధించారు. ఫిట్ ఇండి యాలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మా ఆథెట్లిక్ అసోసియేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ పథకాలు సాధించిన శంకర రమేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సుంకర రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో అనంత ప్రజలకు ఇలాంటి క్రీడా పోటీల కార్యక్రమాల వల్ల నిర్వహించడం వల్ల ఆరోగ్యంగా జీవించడానికి దోహదపడతాయని తెలిపారు.

సాధించిన పథకాలతో సుంకర రమేష్, మాస్టర్స్

అండర్-12 డిస్ట్రిక్ టీమ్ ఎంపిక

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబర్ 5,ప్రభాతవార్త:

అనంతపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏడిసిఏ అండర్-12 ఇంటర్ డిస్ట్రిక్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు సెలెక్షన్ కమిటీ ఎం.కమలాకర్ నాయుడు చైర్మన్, సభ్యులు ఎస్ఎల్ఎన్ ప్రసాద్,ఎం.భార్గవ్‌ల క్రాడాకారుల ప్రతిభను గమణించి టీమ్‌ను ఎంపిక చేశారు. ఈ టోర్నమెంట్ కడపలో జనవరి 6 నుండి 12 వరకు నిర్వహిస్తారు.టీమ్ హనీస్‌రెడ్డి,హేమచంద్ర నాయక్, ధనుష్, జయవీర్,తమోగ్న,లలిత్ కీషోర్, తేశ్వర్ రాజు,చరణ్‌తేజ్ (అనంతపురం) రామ్ చరణ్(హిందూ రుర్)బి.ఉత్తేజ్ యాదవ్,ఎస్‌కె ఇస్మయి ల్(గుంతకల్లు), బిఎం.మోక్షగ్నతేజ (కళ్యాణ దుర్గం),టి.గణేష్ (ధర్మవరం), బురానుద్దీన్, ఎస్.వెంకట్‌లిఖిత్‌రెడ్డి (తాడిపత్రి),స్టాండ్ బాయిలు కుశాల్ రాయల్ ,లాలిత్ సాయి,మనన్ (అనంతపురం),కమ్‌రాన్ పహాద్ (హిందూ పుర్),ఎం.రాజా (ధర్మవరం), బి.ప్రజ్వాల్ (నార్తల).టీమ్‌కు ఆల్ ద బెస్ట్ తెలియజేశారు.

ఎంపికైన అండర్-12 టీమ్

రెవెన్యూశాఖలో సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

మారాయి. ఈ వ్యవహారంతో రెవెన్యూ శాఖలో నియామక విధానాల అవినీతిపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన రెవెన్యూ శాఖలో నియామక విధానాల అవినీతిపై అనేక అనుమానాలకు తావిస్తోంది.

లోకేష్ ఉద్యోగం, పదోన్నతిపై సందేహాలు :

ఈ సంఘటన ప్రజల్లోనూ అనేక సందేహాలను రేకెత్తిస్తోంది. ఎటువంటి పరీక్ష లేకుండా ఉద్యోగం పొందడం, పదోన్నతి లభించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగాలకు నియామక ప్రక్రియ కఠినమైన పరీక్షలతో కూడుకున్నది. అయితే లోకేష్ వ్యవహారంలో ఈ నిబంధనలు ఉల్లంఘించినట్లు తెలుస్తోంది. లోకేష్ అనే వ్యక్తి ఎటువంటి పరీక్ష లేకుండా గ్రామ రెవెన్యూ సహాయకుడి ఉద్యోగం, పదోన్నతి పొందడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే కఠినమైన పరీక్షలు, నియామక ప్రక్రియను అనుసరించాల్సి వుంటుంది. అయితే లోకేష్ పరీక్షలు రాయకుండా ఎలా ఉద్యోగం పొందాడు అనే ప్రశ్న ప్రతి ఒక్కరి మనసులో మెదులుతోంది. అతని ప్రమోషన్ వ్యవహారం, అసలు ఇతనికి పదోన్నతి ఎలా వచ్చిందన్నది అధికారుల వైఫల్యాన్ని లేదా అవినీతిని సూచిస్తోంది. ప్రభుత్వ అధికారులు ఈ వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందించి అసలు నిజాలను వెలుగులోకి తేవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డిమాండ్ :

ఈ విషయం బయటపడడంతో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం తీవ్రంగా స్పందిస్తూ ఈ వ్యవహారంపై వేగవంతంగా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తోంది. నియామకం నుండి పదోన్నతి వరకు జరిగిన అవకతవకలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఈ సంఘటనతో గ్రామ రెవెన్యూశాఖలో నియామక విధానం, పదోన్నతి, జీతాల ఆడిటింగ్ వంటి అంశాలపై ఆరా తీయాల్సిన అవసరం స్పష్టమైంది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారాలపై సీరియస్‌గా దృష్టి పెట్టి నిజాలను వెలుగులోకి తేవాలని గ్రామస్తులు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారం రెవెన్యూశాఖలో నియామక విధానం, ప్రమోషన్ వ్యవస్థలో అవినీతి జరుగుతుందనే అనుమానాలకు బలాన్ని చేకూర్చుతోందని వారు ఆరోపించారు. అయితే ఈ విషయంపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి. ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుసుకోకపోతే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయే ప్రమాదం వుంది.



PROCEEDINGS OF THE REVENUE DIVISIONAL OFFICER, ANANTHAPURAMU
PRESENT: G.R.MAHIDHAR, B.Tech.,

Sub: Andhra Pradesh Last Grade Servants - Anantapuramu District, Kundutti Anantapuramu Division - Promotion of Certain Village Revenue Assistants to the post of Eight Watchman Category-3 of APGLC Rules, 1992 - Orders - Issued.

Read: 1. G.O.Ms.No.561 General Administration (Ser-B) Department, dated: 09.08.1989
2. G.O.Ms.No.545 General Administration (Ser-B) Department, dated: 24.10.1992.
3. The District Collector, Anantapuramu Rc.No.A4/270/2014, dated: 10.08.2017.
4. This Office Rc.No. E/1892/2017, dated: 08.09.2017.
5. This Office Rc.No. E/1892/2017, dated: 19.10.2017.
6. The District Collector, Anantapuramu Rc.No.A4/270/2014, dated: 30.10.2017.
7. This Office Rc.No. E/24/2023, dated: 30.04.2023.

Order:

Consequent on the vacancies arisen for the posts Eight Watchmen in the Cadre of Last Grade Servants, the priority and qualified list of eligible Village Revenue Assistants in the Kundutti Anantapuramu Revenue Division has been prepared and published in all Tehsildar and Sub Revenue Divisional Office, Guntakal.

On consideration of seniority and prescribed qualifications, the following Village Revenue Assistants who were found eligible for promotion to the post of Last Grade Servant.

S.No.	Name of the VRA	Promoted to	Place of posting
	(1)	(2)	(3)
1	Nizi Nagendra, VRA, Kumpatadu	Watchman (Category-3)	Allotted to Guntakal Revenue Division. (Yet to be Notified)
2	E.Venkata Babu, VRA, Gummakonda	Watchman (Category-3)	Tadipatri (Yet to be Notified)
3	Voni Prasad, VRA, Gurthakunta	Watchman (Category-3)	Allotted to Guntakal Revenue Division. (Yet to be Notified)
4	V.Lokesh, VRA, Vidapanakallu	Watchman (Category-3)	Allotted to Guntakal Revenue Division. (Yet to be Notified)
5	M.Jagadish Babu, VRA, Kotaka	Watchman (Category-3)	Allotted to Guntakal Revenue Division. (Yet to be Notified)

The above individual are hereby appointed as Eight Watchman in category-3 of Andhra Pradesh Last Grade Service Rules, 1992 on transfer of promotion and posted as mentioned against 7 to existing vacancies in the time scale of Pay Rs. 26000-600-21600-660-23760-720-25440-760-26200-830-28230-890-29120-960-30200-1000-31200-1070-33310-1260-35830-1320-37150-1400-38550-1480-40030-1560-41590-1640-43230-1720-44950-1800-46750-1880-48630-2000-50630-2040-52670-2120-54790-2200-56990-2240-59230-2320

లోకేష్‌కు పదోన్నతి కల్పించిన ఉత్తర్వులు

విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తాం - ఎస్టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

మధ్యంతర భృతిని, డిఎలను ప్రకటించాలి, దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలను చెల్లించాలని ఎస్టియు 78వ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా సిపిఐ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పర్యవేక్షకులు సి.నాగరాజు, జిల్లా పరిశీలకులు గోకారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యా రంగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజినేయులు,జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.ప్రసాద్‌లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్టియు నేతలు

IIన రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

యాడికి, జనవరి 5 ప్రభాతవార్త

మకరసంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని రాయల చెరువు గ్రామంలో ఈ నెల 11, 12తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి 20 వేలు, ద్వితీయ బహుమతి 15 వేలు, తృతీయ బహుమతి 10 వేలు, నాల్గవ బహుమతి 5 వేల రూపాయలను ప్రదానం చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 9వతేదీలోపు క్రీడాకారులు ఎంట్రీ ఫీజు 600 రూపాయలను చెల్లించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 96760 67817 (శేఖర్), 9908398415 (మాదాల శంకర్‌నాయుడు)లను సంప్రదించి వారి జట్టు వివరాలు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.

టోర్నమెంట్ వివరాలు వెల్లడిస్తున్న రాయలచెరువు క్రీడాకారులు

నేడు శింగనమలలో ప్రజా సమస్యల పరిష్కారవేదిక

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జనవరి 5 ప్రభాతవార్త

సోమవారం శింగనమలలో ప్రజా సమస్యల పరిష్కారవేదికనకార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శింగనమల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం ఉదయం 9 నుండి ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నియోజ కవర్గం ప్రజలు సద్వినియోగం చేసుసుకోవాలని ఆయన సూచించారు. కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన తెలియచేశారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

5 మంది జూదరులు అరెస్ట్ - రూ.5,550 స్వాధీనం

యల్లనూరు, జనవరి 5 ప్రభాతవార్త

మండలంలోని బుక్కాపురం గ్రామంలో జూదమాడుతున్న వారిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఏఎస్ఐ సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదమాడుతున్నారన్న సమాచారం మేరకు పుట్లూరు సిఐ ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి జూదమాడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5,550 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌నారాయణ, కానిస్టేబుళ్లు నవీన్, నాగరాజు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేకపూజలు

తాడిపత్రిరూరల్, జనవరి 5 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసు కోన లో వెలసిన శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం అర్చకులు ఇంద్రశర్మ స్వామివారికి సుప్రభాతసేవ, తిరుమంజనసేవ, పుష్పార్చన, పుష్పాలంకరణ, సహస్రనామార్చన, విశేషపూజలు, తిరుప్పావై పారాయణం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామిని అలంకరించిన దృశ్యం

రైల్వే అభివృద్ధికి శక్తి వంచన లేకుండా సహకరిస్తా

సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర మంత్రి సవిత

సభలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు

(మొదటి పేజీ తరువాయి) కేంద్రం నుండి రైల్వే శాఖ మంత్రి మన ప్రాంతానికి రావడం ఎంతో శుభ పరిణామం అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా పెనుగొండ ప్రాంతం నిత్యం ప్రజలు అనేక పనులకు వెళ్లి రావడం జరుగుతున్నదని, కర్ణాటక ప్రాంతం దగ్గరగా ఉందని అలాగే పెనుగొండలో కూడా పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని అందువల్ల ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక దృష్టిని సారించాలని మంత్రిని కోరారు. 2018లో తాను పెనుగొండ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రస్తుత బ్రిడ్జి నిర్మాణమునకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేశారని ఎంపీ గుర్తు చేశారు. చాకర్లపల్లి బ్రిడ్జికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అయితే గత రాష్ట్ర ప్రభుత్వ పాలనలో బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయిందని తెలిపారు. ఈ ప్రాంతంలో కియా కార్ల పరిశ్రమ ఏర్పడడంతో ట్రాఫిక్ సమస్య కూడా ఉందని పర్యాటక కేంద్రంగా ఉన్న ఈ ప్రాంతానికి ప్రత్యేక సహకారాలు అందించాలన్నారు. మచిలీపట్నం ధర్మవరం రైలును హిందూపురం వరకు పొడిగించాలని, హౌరా ఎక్స్రెస్, నర్సాపురం బెంగళూరు రైళ్లను పెనుకొండ రైల్వేస్టేషన్ల లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు. సభలో మంత్రి సవిత మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్.ల నేతృత్వంలో ఉన్నాయి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరు అన్నారు. కూటమి ప్రభుత్వం స్ఫూర్తి దాయకంగా భావితరాల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల్లో మంచి ప్రభుత్వముగా గుర్తిం పబడింది అన్నారు. ప్రజలు, పర్యాటకులకు రైల్వే సేవలు అవసరంగా గుర్తించి సహకారాలుఅందించాలని కేంద్ర మంత్రిని కోరారు. సభలో పుట్ట పర్తి శాసనసభ్యురాలు శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు రైల్వే అండర్ బ్రిడ్జిని రోడ్డు ఓవర్ బ్రిడ్జిగా మార్చాలని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. రు. 33.5 కోట్లతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం పట్టణ సమీ పంలో రైల్వే ట్రాక్ పై 33.5 కోట్ల రూపాయలతో నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జిని ఆదివారం కేంద్ర రైల్వే, జల శక్తి సహాయ మంత్రి వి. సోమన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చేనేత జౌలి శాఖ మంత్రి సవిత హిందూపురం పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథిలు ప్రజలకు అంకితం చేశారు. అంతకుముందు కేంద్రమంత్రి సోమన్నకు ఎంపీ పార్థసారథి రాష్ట్ర మంత్రి సవిత గజమాలతో స్వాగతం పలికారు . తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు రైల్వే అధికారులు పెద్ద ఎత్తున కేంద్రమంత్రి కి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కలెక్టర్ టి ఎస్ చేతన్ ఆర్డీవో ఆనంద్ కుమార్ డీఎస్పీ వెంకటేశ్వర్లు తహసిల్దార్ శ్రీధర్ రైల్వే చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్) అజయ్ శర్మ డివిజనల్ రైల్వే మేనేజర్ అమితేష్ కుమార్ సిహ్నా, అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం మోహన్ పూర్ల, రైల్వే చీఫ్ ఇంజనీర్ (కన్స్ట్రక్షన్) ప్రేమ్ నారాయణ రైల్వే అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

చిరుదాన్యాల సాగు విస్తీర్ణం పెంచాలి

- వ్యవసాయశాఖ కమిషనర్, డైరెక్టర్ ఢిల్లీ రావు

కదిరి, జనవరి 5 ప్రభాతవార్త

చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచడంతోపాటు ప్రాసెసింగ్, ప్రొక్యూర్‌మెంట్ విధానాలపై రైతులలో అవగాహన పెంచాలని, వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు పేర్కొన్నారు. ఆదివారం కదిరి రూరల్ మండలంలోని బత్తలపల్లి గ్రామంలో రైతు గుర్రప్ప పండించిన చియా పంటను పరిశీలించి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొర్రకొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో విక్రయించాలని కమిషనర్ దృష్టికి రైతులు తీసుకొచ్చారు. ఈ విషయాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గాండ్లపెంట మండలం లోని కటారుపల్లిలో రెడ్స్ సంస్థ ఏర్పాటు చేసిన ప్రాసెసింగ్ యూనిట్, మొటుకుపల్లిలో తిరుపాల్ సాగు చేసిన టమోటా పంటను పరిశీలించారు. పంట యాజమన్యా పద్ధతులు వివరించి, చీడపీడలకు తగు సలహాలు, సూచనలు ఇచ్చి మార్కెటింగ్ సదుపాయాల పై రైతులతో చర్చించారు. కార్యక్రమంలో ప్రాసెసింగ్ యూనిట్ మేనేజర్ దినేష్, ఆర్డిఓ వివిఎస్ శర్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్‌రావు, వ్యవసాయ శాఖ ఏడిఏ సత్యనారాయణ, డిఆర్‌సి ఏడిఏ సనా వుల్లా, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస రెడ్డి, ఉద్యానశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి, ఏపి సీడ్స్ మేనేజర్ వెంకటసుబ్బయ్య, సిబ

04ATP05_04ATP05.qxd 05-01-2025 PM 11:35 Page 1

ఆరోగ్య సంరక్షణ ప్రతి పౌరుని బాధ్యత

- మెరుగైన సమాజం కోసం క్రీడాకారులు కృషి చేయాలి - మాస్టర్స్ అసోషియేషన్ పోటీలు ఘనంగా ప్రారంభించిన స్థానిక ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

అనంతపురం, జనవరి 5 ప్రభాతవార్త బ్యూరో

ఆరోగ్య సంరక్షణ ప్రతి పౌరుని బా ధ్యత అని, మెరుగైన సమాజం కోసం క్రీడాకారులు కృషి చేయాల్సిన అవసరం ఎం తైనా ఉందని అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం మాస్టర్స్ అసోషి యేషన్ పోటీలు ఎంపి చేతులు మీదుగా ఘనంగా ప్రారంభించారు. అనం తరం స్థానిక జెఎన్‌టియు క్రీడా ప్రాంగణంలో కీలక ఉపన్యాయం చేశారు. మెరుగైన ఆరోగ్య సమాజమే లక్ష్యంగా శారీరక, మాన సిక వికాసాన్ని పెంపొం దించడానికి క్రీడలు ఎంతో దోహదఉ దుతాయని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మా ఆధ్వర్యం లో జరుగుతున్న ఈ పోటీలు అన్ని వయస్సుల వారికి ఉప యోగపడుతాయని వారి ఆరోగ్యానికి ఆనందానికి కారణమవు తాయని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మా ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలు అన్ని వయస్సుల వారికి ఉపయోగ పడుతాయని వారి ఆరోగ్యానికి ఆనందానికి కారణమవుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియు వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ సుదర్శన్‌రావు, ఎస్కేయూ రిజిస్ట్రర్ రమేష్‌బాబు, ఎస్కే యూ మాజీ రిజిస్ట్రర్ ప్రొఫెసర్ సుధాకర్‌బాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొండయ్య, జిల్లా బార్ అసోషియేషన్ అధ్యక్షులు న్యాయ వాది గురుప్రసాద్, డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్‌రెడ్డి, మా అసోషియేషన్ ప్రెసిడెంట్ కోమల పాటి సుధాకర్ బాబు, కార్యదర్శి సికిందర్, మా కమిటీ సభ్య లు, దాతలు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే విజేతలకు మెడల్స్‌ను మా అధ్యక్షు డు శ్రీ కోమలపాటి సుధాకర్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు.

మాస్టర్స్ అసోషియేషన్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యాలు

ఉపాధ్యాయ ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలి

- ఏపిటిఎఫ్ నేతల డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కార్యవర్గ సమావేశం స్తానిక ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఎన్.రఘురామిరెడ్డి, రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నర్సింహులు, రాష్ట్ర కార్యదర్శి జి.పాతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ జిల్లా పూర్వ అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగిస్తూ నేటి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఉపాధ్యాయులకు ఉద్యోగులకు పెన్షనర్లకు ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా ఉ న్నటువంటి ఆర్థిక ఆర్థికేతర సౌలభ్యలకు సంబంధించి తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెరవేరుస్తామని అనేకసార్లు హామీ ఇచ్చి నేటికి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలుగా పూర్తి కావచ్చి 13వ పిఆర్‌సి కమిషన్ నియామకం గాని ఇంటీరియం రిలీఫ్ ప్రకటన డిఏ బకాయిలుగాని సరెండర్ లీవుల నగదు మార్పిడి కాని పిఎఫ్ ఏపిజిఎల్ తదితర లోన్లు గాని నేటికి ఇవ్వకపోవడం విచారకరమని నేటి ప్రభుత్వం మీద ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ఎన్నో ఆశలతో ఉన్నారని కనీసం మీ సంక్రాంతి కైనా ఉద్యోగ ఉపాధ్యాయులకు తీపి కబురు అందిస్తారని ఎంతో ఆశతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, జిల్లా పూర్వ అధ్యక్షుడు బి.వెంకటేషులు, జిల్లా ఉపాధ్యక్షులు దేశాలు నాగరాజు, మోహన్‌రెడ్డి, సతీష్‌కుమార్, బొమ్మయ్య, కార్యదర్శి చెన్నకేశవులు, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి, రమణ తలారి కృష్ణ ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.వన్నప్ప, సాంస్కృత కమిటీ కన్వీనర్ జి.గురు రాజు, జిల్లా నాయకులు, గోరంట్ల శ్రీనివాసులు, రామకృష్ణ, మేలు కుంట రవి, సంగప్ప, ఓబున్న, గోవర్ధన్, చిదంబరరెడ్డి, నజిర్, నారాయణ స్వామి, ధనుంజయ, శ్రీనివాసులు, వన్నూర్, సుహెల్, ఆదినారాయణరెడ్డి, పవన్, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

టగ్ ఆఫ్ వార్ జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

పామిడి, జనవరి 05 ప్రభాతవార్త

మహారాష్ట్రలోని పార్గర్‌లో జరుగనున్న 37వ జాతీయస్థాయి సీనియర్ టగ్ ఆఫ్ వార్ పోటీలకు రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 28 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు సీనియర్ టగ్ ఆఫ్ వార్ అసోషియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సునీల్‌రెడ్డి, విక్టర్, గల్స్‌టీం కోచ్, కేజీబీవీ పీఈటి జ్యోతి పేర్కొన్నారు. స్థానిక అంబేద్కర్ భవనం నందు ఆదివారం కర్నూల్, అనంత పురం, కడప, సత్యసాయి, చిత్తూరు జిల్లాన నుండి సీనియర్ టగ్ ఆఫ్ వార్ జాతీయస్థాయి పోటీలకు ప్రాబుల్స్ సెలక్షన్ నిర్వహించారు. సీనియర్ విభా గం 640 కేజీ బాయ్స్ కేటగిరిలో సీనియర్ క్రీడాకారుడు నక్కల రామా ంజనేయులు, ఈశ్వర్, హనుమేష్, శ్రీనివాస్, నాగరాజు, సాయి కుమార్ నాయక్, సందీప్‌కుమార్ ఎంపికవ్వగా 580 కేజీ బాయ్స్, గల్స్ మిశ్రమ కేటగిరిలో స్పందన, మాలిని, లలితకుమారి, రాణి, నాగరాజు, రాజశేఖర్, నాగమణి, మహమ్మద్‌దావూద్, తరుణ్, శాంతూను ఎంపిక చేశామన్నారు. 580 కేజీ గల్స్ సీనియర్ కేటగిరి విభాగంలో రమాదేవి, యశ్వంతి, అక్షయ, కీర్తన, అమృత, చంద్రిక, సురేఖ పథకాలను సాధించారని తెలిపారు. పథకాలు సాధించిన క్రీడాకారులు ఈనెల 9వ తేది వరకూ మహారాష్ట్రలో నిర్వ హిస్తున్న జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఈకార్యక్రమంలో బహుజన సేవా సమితి కల్లుమడి చలపతి, జి.కొట్టాల రమేష్, అంబేద్కర్ భవనం అధ్యక్షులు కుమారస్వామి, సుధాకర్, జాతీయస్థాయి గోల్డ్ మెడలిస్ట్ సాకే గోవిందు, షాప్ కుస్తీ కోచ్ రాఘవేంద్రం తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీలకు క్రీడాకారులు వీరే.

వైభవంగా నాగలమడక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవం

పావగడ,

జనవరి 5 ప్రభాతవార్త

పావగడ తాలూకాలో అత్యంత ప్రసిద్ధిగాంచిన నాగల మడక సుబ్రహ్మణ్యేశ్వ రస్వామి బ్రహ్మరథో త్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారికి ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల 30 నిమి షాలకు స్వామివారి బ్రహ్మోత్స వాన్ని ఎమ్మెల్యే హెచ్‌వి. వెంకటేష్, ఎడిసి తిప్పే స్వామి, ఏసి శివప్ప, తహశీల్దారు వరదరాజులు రథాన్ని లాగారు భక్తులు స్వామివారి రథంపై అరటిపండ్లను వేసి తమ మొక్కు బడులను తీర్చుకు న్నారు. భక్తులకు ఆలయం కమిటీ వారు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. దాదాపు లక్షకుపైగా భక్తులు జాతరలో పాల్గొన్నట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా సిఐ గిరీష్, సురేష్‌ల ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తును నిర్వహించారు.

రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎమ్మెల్యే పరిటాల సునీతకు స్వాగతం పలుకుతున్న ఆలయ సిబ్బంది

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నాగలమడక జాతరలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత : పావగడ తాలూకాలో ఆదివారం జరిగిన నాగలమడక సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి బ్రహ్మరథోత్స వం జాతరలో రాప్తాడు తెలుగుదేశం పార్టీ ఎమ్మె ల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి. వెంకటేష్, మాజీ మంత్రి వెంకటరమణప్పలు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట పావగడ మున్సిపాలిటీ అధ్య క్షుడు రాజేష్, కౌన్సిలర్ టెంకాయలు రవి, సమాజ సేవకుడు కాంగ్రెస్ యువనేత ఎగువపల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వడ్డిపల్లి సబ్ స్టేషన్ నందు రైతులకు విధ్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ

ఆత్మకూరు, జనవరి 05 ప్రభాతవార్త

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని టిడిపి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల పరిదిలోని వడ్డిపల్లి సబ్ స్టేషన్ నందు ఆదివారం రైతులకు విధ్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా బోయ గంతి శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు అన్నివిధాల అభివృద్ధి చెందాలని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నారని త్వరలోనే వాటి అమలు చేయటం ద్వార వారంతా సుభిక్షంగా ఉంటారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారని చంద్రబాబునాయుడు సారాధ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకుని రైతులకు ట్రాన్స్‌పార్మర్లను పంపిణీ చేయించి సాగుకు అవసరమైన పరికరరాలను అందించటానికి చర్యలు చేపట్టడటం శుభపరిణామని అన్నారు. ఇదేక్రమంలో లో వేల్టేజ్ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే పరిటాల సునీత మండలానికి రెండు ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయించటం పట్ల అటు ప్రజలు ఇటు రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలకు మేరకు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజాభ్యున్నతికి పాటుపడు తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు తలుపూరు విశ్వనాథ్‌రెడ్డి, మదిగుబ్బ లక్ష్మీనారాయణ, రాష్ట్ర బిసిసెల్ అధికార ప్రతినిధి వడ్డే నాగేంద్ర, వాల్మీకి సాధికార కమిటీ అధ్యక్షులు కందుల గుజ్జుల ఓబుళ పతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విధ్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎస్ఎస్‌బిఎన్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ (అటానమస్) కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఆదివారం మూడో రోజు జరిగిన సమ్మేళనానికి అనం తపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ఈ సమ్మేళనంలో పాల్గొనడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. ప్రతి మనిషి జీవితంలో తాము చదువుతున్న కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం ద్వారా పాత మిత్రులను, గురువులను కలవడం ఎంతో ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మన కళాశాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించగలగడం చాలా సంతృప్తిని ఇస్తుందన్నారు. ఇవి నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి మరిన్ని అవకాశాలను కల్పిస్తామని నాకు నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ప్రెసిడెంట్ పిఎల్ ఎన్ రెడ్డి, సెక్రెటరీ నిర్మలమ్మ, ఆర్‌డిటి చీఫ్ కమర్షియల్ అండ్ ఇన్‌కమ్ ట్యాక్స్ నరసిం హప్ప, రమేష్ బాబు, నాగభూషణం, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శివచం ద్ర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

క్రీడా చంద్రుడు

- అభినందించిన ఎంపి అంబిక

పుట్టపర్తి, జనవరి 05, ప్రభాతవార్త

చదువు చెప్పడం లోనే కాకుండా క్రీడలలో సత్తా చాటుతూ క్రీడా చంద్రుడుగా నిలుస్తున్నారు తాడిపత్రి ప్రభు త్వ పాలిటెక్నిక్ లో పనిచేస్తున్న ఇఇఇ (త్రిబుల్ఇ) అధ్యాపకుడు ఒంటికొండ చంద్ర మోహన్. మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియే షన్ ఆదివారం జెఎన్‌టియులో నిర్వహించిన అనంతపురం జిల్లా అథ్లెటిక్స్ సెలెక్షన్స్‌లో ప్రతిభని కనవరి చారు.100 మీటర్ల రన్నింగ్‌లో జిల్లా స్థాయిలో 35+ విభాగం లో రజత పథకం, 800 మీటర్ల విభాగం లో కాంస్య పథకం మరియు షార్ట్ పుట్ లో కాంస్య పతకం సాధించి తనను తాను నిరూపించుకున్నారు. ఒక్క వ్యక్తికి మూడు విభాగాలు మాత్రమే పాల్గొనాలనే నిభందన ఉన్నప్పటికీ, మూడు విభాగాల లోను ప్రతిభ కనబ రచి నందుకుగాను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంత పురం ఎంపీ అంబిక వాల్మీకి లక్ష్మీనారాయణ, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.సుధాకర్ బాబు, జెఎన్‌టియు పీడీ జోజి రెడ్డిలు ఆయనను అభినందనలు తెలియజేశారు.

తాను సాదించిన పతాకాలతో అధ్యా పకుడు ఒంటికొండ చంద్రమోహన్

ఆదర్శప్రాయుడు అనంత వెంకటరెడ్డి

- బిసి రీజనల్ కోఆర్డినేటర్ బిసి రమేష్‌గౌడ్

అనంతపురం సిటీ, జనవరి 5 ప్రభాతవార్త

జిల్లా అభివృద్ధిలో నేటి తరం నేతలకు మార్గ దర్శకంలో ఆదర్శ ప్రాయుడు దివంగత నేత అనంత వెంకటరెడ్డి అని వైసీపీ టాస్క్‌ఫోర్స్ సభ్యులు బిసి రమే ష్‌గౌడ్ కొనియాడారు. దివంగత నేత అనంత వెంకటరెడ్డి వర్ధం తిని పుర స్కరించు కుని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగుల కు, వారి సహాయకులకు అన్నదానంతోపాటు బ్రెడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనంత వెంకట రామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజ మ్మ, నగర మేయర్ వసీం, సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, నగరా ధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి చేతులు మీదుగా బిసి రమేష్‌గౌడ్ అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో అనంత వెంకటరెడ్డి తనదైన ముద్రను వేసుకున్నారని పేర్కొ న్నారు. జిల్లాకు సాగునీటి సాధనలో అనంత వెంకటరెడ్డి చేసిన కృషి మరువలేనిదని, ఆయన చేసిన దానికి గుర్తింపుగా హంద్రీనీవా ప్రాజెక్టు అనంత వెంకటరెడ్డి హంద్రీనీవా ప్రాజెక్టుగా దివంగత నేత వైఎస్ రాజశేఖ ర్‌రెడ్డి నామకరణం చేశారన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తామని పేర్కొ న్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న అనంత వెంకటరావి ఎరెడ్డి, బిసి రమేష్‌గౌడ్

జీవో 524ను రద్దు చేసి జడ్పి టీచర్లకు ఎంఈఓ పదోన్నతులు క ల్పించాలి

- నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పోస్టులు పంచాయితీరాజ్ విభాగానికి చెందినవి, ఇవి పూర్తిగా జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకే సంబంధించినవేనని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్య దర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఎంఇఓ పోస్టులు జిల్లా పరిషత్ ఉపాధ్యాయుల పోస్టులేనన్నారు. ఎంఈఓ పోస్టులు జిల్లా కేడర్ పోస్టులు, లోకల్ క్యాడర్‌గా ఆర్గనైజ్ చేయబడినవి కావని వివరించారు. డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్ (డయోస్) పోస్టులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధజంచిన లోకల్ క్యాడర్ పోస్టులని తెలిపారు. ఎంఈఓ, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పోస్టులు వేర్వేరు, విభిన్నమైన నిబంధనలతో ఉంటాయని సోదాహరించారు. పంచాయితీ రాజ్ ఉ పాధ్యాయుల సర్వీస్ నిబంధనలు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలకన్నా వేరన్నారు. జిఒఎంఎస్ నెంబర్ 524 కేశవులు అండ్ ఓర్స్ తీర్పులో ప్రతిపాదిత సూత్రాలను అతిక్రమించిం దని వివరించారు. జిఎంఎంఎస్ నెంబర్ 524ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ప్రమోషన్ల ద్వారా ఎంఇఓ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిఒఎం ఎస్ నెంబర్ 605 (18-12-1986), జిఒఎస్ఎస్ నెంబర్ 66 (13-2-198 9) ప్రకారం ఎంఇఓ పోస్టులు పంచాయితీరాజ్ విభాగానికి చెందిన, వీటిని మండల విద్య, మహిళా, శిశు సంక్షేమ అధికారిగా పేరు మార్చారని సోదాహరించారు. జిల్లాఓఎంఎస్ నెంబర్ 170 (09-05-2002) ప్రకారం, ఎంఈఓల జీతాలు రగాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పరిధిలో తీసుకోవడం జరుగుతోందని తెలుపుతూ, జిఒఎంఎస్ నెంబర్ 10 మేరకు ఎంఈఓ పోస్టులన్నీ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులవేనని పేర్కొన్నారు. ఆర్సి నెంబర్ 109 /198, ఆర్‌సి నెంబర్ 2017/2003 ప్రకారం, ఎంఈఓ పోస్టులు జిల్లా కేడర్ పోస్టులు, లోకల్ క్యాడర్ పోస్టులు కావని తెలి పారు. జిఓ ఎంఎస్ నెంబర్ 529(14-5- 1976) ప్రకారం, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్ పోస్టులు ప్రభుత్వ ఉపా ధ్యాయులకు సంబంధించిన లోకల్ క్యాడర్, జోనల్ పోస్టులని వివరిస్తూ, ఒఎ నోట్ ప్రకారం రాష్ట్రపతి ఆమోదం లేనిదే గెజిటెడ్ అప్‌గ్రేడ్ చెల్లదన్నారు. కేశవులు తీర్పు (సేరా 95) ప్రకారం, స్థానిక క్యాడర్ పోస్టుల పవిత్రతను రాష్ట్రపతి ఆమోదం లేకుండా ఉల్లంఘించకూడదు. పేరా 96 ప్రకారం, జోనల్ పోస్టులను ఇతర పోస్టులతో విలీనం చేయడం లేదా వాటి పవిత్రతను కలుషితం చేయడం సాధ్యం కాదని పేర్కొంటూ, తీర్పు ప్రకారం లోకల్ కాడర్‌గా ఆర్గనైజ్ కాబడిన డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పేరు మార్చడం కానీ, అప్‌గ్రేడ్ చేయడం కానీ, డీగ్రేడ్ చేయడానికి, విలీనం చేయడానికి వీలు లేదని ఉటంకించారు. జిఒఎంఎస్ నెంబర్ 524లో అనేక లోపాలు ఉన్నాయని స్పష్టం చేశారు. డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ స్కూల్స్ పోస్టులను ఎంఈఓ పోస్టులుగా రీడిసిగ్రేట్ చేయడం ద్వారా, స్థానిక క్యాడర్ సమగ్రతను అడ్డుకుంటోందని తెలియపరిచారు. రాష్ట్రపతి ఆమోదం లేకపోవడం, సుప్రీ ం కోర్టు తీర్పు చెప్పిన ప్రకారం ఈజిఒ అతిక్రమించిందని వక్కాణించారు. జిఒఎంఎస్ నెంబర్ 524ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ పోస్టులను అర్హులైన జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు మాత్రమే ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతి వేడుకల దృశ్యాలు

చంద్రశేఖర్ ది మంచి మనస్తత్వం - ఆత్మీయ సన్మాన సభలో వక్తలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

హెచ్ఎం బొలికొండ చంద్రశేఖర్ మంచి మనస్సును మనిషి అని వక్తలు పేర్కొన్నారు. నార్పల మండలం సి.బండమీదపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పనిచేస్తున్న చంద్రశేఖర్ ఉద్యోగ విరమణ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం అనంతపురంలో గుత్తిరోడ్డులోని కనకదా సు ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఏపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, ఏపిటిఎఫ్-1938 రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కులశేఖర్‌రెడ్డి, హెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు జయరామరెడ్డి, ఏపిటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పాతిరెడ్డి, ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్, ఎస్ఎల్‌టిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానందరెడ్డి, పిఎస్ హెచ్ఎం సంఘం నేత మర్రిస్వామి ముఖ్య అతిథులుగా హాజరై హెచ్ ఎం సేవలను కొనియా డారు. చంద్రశేఖర్‌ఉపాధ్యాఉడిగా పనిచేస్తూ హెచ్ఎం గా పదవీ విరమణ పొందే వరకు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేశారన్నారు. ఆయన చిన్నవారిని కూడా అన్న, అక్క అంటూ మర్యాదగా పిలిచేవారని, ఆయన ఒక మంచి మనస్తత్వం కలిగిన వారని కొనియాడారు. అదే విధంగా ఆయన ఉపాధ్యాయులు, హెచ్ఎంలను పరోక్షం గా, ప్రత్యక్షంగా అందించిన సేవలను కూడా కొనియా డారు. ఆయన పదవీ విరమణ పొందిన తర్వాత ఆయురారోగ్యాలతో కుటుం బ సభ్యులతో కలిసి సుఖ సంతోషంగా జీవించాలని ఆకా ంక్షించారు. హెచ్ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నేను 42 సంవత్సరాల ఉపాధ్యాయ జీవితంలో 15 సంవత్సరాలు సెకండరీ గ్రేడ్ టీచర్‌గా, 14 ఏళ్లు ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎంగా, రెండు సంవత్సరాలు ఎంఈఓగా, 12 ఏళ్లు గ్రేడ్-2 హెచ్ఎంగా పని చేసి ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దామన్నారు. అదే విధంగా ఏపిటిఎఫ్ మండల, జిల్లా రాష్ట్ర బాధ్యబాధ్యునిగా, హెచ్ఎంఏ జిల్లా గౌరవ అధ్యక్షులుగా, అనేక ఉపాధ్యాయ ఉద్యమాలు, ప్రజాహిత కార్ యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఆత్మీయ సన్మానానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అనంతరం హెచ్ఎం చంద్రశేఖర్ దంపతులను అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యా యులు, బంధువులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, వందలాది మంది పాల్గొన్నారు.

హెచ్ఎం చంద్రశేఖర్‌ను సన్మానిస్తున్న ఎస్ఎల్‌టిఏ నాయకులు

మాట్లాడుతున్న హెచ్ఎం చంద్రశేఖర్

పిఎస్‌హెచ్ఎం సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

అనంతపురం న్యూటౌన్, జనవరి 5 ప్రభాతవార్త

ప్రైమరీ స్కూల్ హెచ్ఎం అసోషియేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను సాయంత్రం అనంతపురం జిల్లా విద్యాశాఖ పరీక్షలు విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవింద నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏసికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఏసి కూడా పిఎస్ హెచ్ఎంలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం సంఘం స్టేట్ సెక్రెటరీలు వెంకటరమణ, మర్రిస్వామి, గౌరవాధ్యక్షులు కెటి రంగ ప్రసాద్, గౌరవ సలహాదారులు ఇజి నాగభూషణం, అధ్యక్షులు నారాయణస్వామి, జనరల్ సెక్రెటరీ రమణ ప్రసాద్, ట్రెజరర్ ఈశ్వరయ్య, జోనల్ కార్యదర్శిలు కె.ఈశ్వరయ్య, సి.ఆంజినేయులు, కె.పుల్లయ్య, ఎన్.ఆదినారాయణ స్వామి, యు.వెంకటేశ్వర్లు, మురళీ ప్రసాద్, టి.శ్రీధర్, బి.గంగర